## యాదవ హక్కుల సాధనకు ఉద్యమించాలి

జైనథ్, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లాతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని యాదవులు యాదవ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అఖిల భారత యాదవ సంఘం మండలాధ్యక్షుడు పులివేని గణేశ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. యాదవులను ఏకతాటిపై తీసుకువచ్చేందుకు అన్ని గ్రామాల్లో కమిటీలను నియమిస్తున్నామన్నారు. యాదవ సంఘంపై పలు అంశాలపై దిశనిర్దేశం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్కం రమేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి పిడుగు సంతోష్ యాదవ్, కోశాధికారి ముక్కెర లక్ష్మణ్ యాదవ్, యాదవులు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ఇంద్రవెల్లి, జనవరి 15 : ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హులను గుర్తించడానికి చేపడుతున్న సర్వేను పకడ్బందీగా చేయాలని ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా శాఖలఅధికారులతో ప్రజా పాలన దరఖాస్తుల అర్హులను గుర్తించే సర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులను గుర్తించడానికి బుధవారం నుంచి గ్రామాల్లో సర్వేలు చేయడం జరుగుతుందన్నారు. 21న గ్రామసభలు నిర్వహించి సంక్షేమ పథకాల కోసం అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. 26 నుంచి సంక్షేమ పథకాలు అర్హులకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏవో రాథోడ్ గణేశ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అభినందనలు

ఎదులాపురం, జనవరి 15 : మకర జ్యోతి దర్శనంతో అయ్యప్ప స్వామి దీక్షలు ఆచరిస్తూ కొనసాగిస్తున్న భక్తులకు మాజీమంత్రి జోగు రామన్న అభినందనలు తెలిపారు. సంక్రాంతి పర్వదినంతోపాటు మకర జ్యోతి దర్శనం రోజు కావడంతో ఉదయం బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు జోగు రామన్నను శాలువాతో సత్కరించారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఉట్నూర్, జనవరి 15: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 15: సిరికొండలోని ఎంపీడీవో కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ 16 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఖానాపూర్, జనవరి 15 : ఖానాపూర్ నియోజకవర్గంలో విద్య, వైద్య, రైతాంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐఎంఎల్(న్యూ డెమోక్రసీ) ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా వందల ఎకరాల భూములు సాగునీరు అందక బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులపై దృష్టి సారించి కెనాల్‌కు సైడ్ సీసీ, తూములకు మరమ్మతులు చేపట్టి ఖానాపూర్, కడెం మండలాల రైతులను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ దవాఖానల్లో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి రోగులకు నాణ్యమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పలు మండలాల విద్యార్థులకు ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు సర్దార్, గోపి, నర్సయ్య, లింగన్న, వెంకటేశ్, రాజేశ్, స్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణానికి ఆర్‌ఎస్‌ఎస్ తోడ్పాటు



మాట్లాడుతున్న ధర్మాజీ చందనే

భైంసా, జనవరి 15 : సమ సమాజ నిర్మాణానికి ఆర్‌ఎస్‌ఎస్ తోడ్పాటు ఇస్తున్నదని ధర్మాజీ చందనే అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా భైంసాలోని ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నర్సింహ కల్యాణ మండపంలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ధనిక, తక్కువ, ఎక్కువ అనే బేధం లేకుండా దేశంలోని ప్రజలందరూ గౌరవింపబడడానికి ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న కార్యక్రమాలు పాలుపంచుకుంటున్నాయని అన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ప్రచారక్ కల్వగూరి ప్రభు కుమార్, సాదుల కృష్ణదాస్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, జనవరి, 15 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో కుంటాల మండలం కల్లూరు, కుంటాల గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి ఉత్సవం నిర్వహించారు. వక్తగా హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ కార్యవాహ ఉప్పు అరుణ్ రాజ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతతో పాటు సంఘం ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సమాజంలో మార్పు తేవడానికి పంచపరివర్తన పేరుతో గ్రామగ్రామాన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గోసేవ ప్రముఖ్ కొత్తకాపు నారాయణ, జిల్లా ప్రచార ప్రముఖ్ వంగల సుధాకర్, స్వయం సేవకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్లి(టీ)లో వాతావరణ సూచిక పరిశీలన

తాంసి(భీంపూర్), జనవరి 15: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టీ)లో కొన్నేళ్లుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్న విషయం తెలిసిందే. అక్కడ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఉన్న ఏడబ్ల్యూఎస్ స్టేషన్ నుంచి వాతావరణ రికార్డు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో వాటిని బుధవారం గణాంకాల శాఖ అధికారులు పరిశీలించారు. ఖచ్చితత్వాన్ని ధ్రువీకరించారు.

## ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖానాపూర్, జనవరి 15 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ శివారులోని జమ్మిగద్దె వద్ద శమిపూజ వృక్షాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పట్టణ పెద్దలు బుధవారం ఎస్ఐ రాహుల్ గైక్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. ఇక్కడగంగరావు, ప్రభాకర్, రమేశ్, రాజేశ్వర్ ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




జైనథ్: మాట్లాడుతున్న పీఆర్‌వో కేసర్ సింగ్

జైనథ్, జనవరి 15 : వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నేషనల్ హైవే పీఆర్‌వో కేసర్ సింగ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం డొల్లర గ్రామంలో వివిధ వాహనదారులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. జీబ్రా క్రాసింగ్ గుర్తులను పాటించాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడుపొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈపీఎల్ సిబ్బంది ఎస్ శంకర్, ఎస్ చంద్రపతి, డీఐఆర్ నర్సింహ, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బేల, జనవరి 15: వాహనదారులు తమ వెంట లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైన వాహన పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని సీఐ సాయినాథ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బేలలోని వారసంతలో ఎస్ఐ దివ్యభారతితో కలిసి ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైనథ్ సీఐ సాయినాథ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తే ప్రమాదాలు నివారించ వచ్చని తెలిపారు. సంబంధిత డ్రైవర్లు ఫిట్‌నెస్‌తో పాటు వాహనాలు కండిషన్‌లో ఉండాలని పేర్కొన్నారు. లైసెన్స్ లేని డ్రైవర్లు మండల ఎస్ఐ దగ్గర పేర్లు నమోదు చేస్తే ఆర్‌టీఓ కార్యాలయానికి పంపించి లైసెన్స్‌లు సత్వరమే వచ్చేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ దివ్యభారతి, ట్రైనీ ఎస్ఐ సాయిరామ్, మండల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### వాహన ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలి

బాసర, జనవరి 15 : వాహనాదారులు ఎల్లప్పుడు తమ వెంట ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలని ఎస్ఐ గణేశ్ అన్నారు. మంగళవారం రాత్రి నిర్మల్ జిల్లా బాసరలో వాహనదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ప్యాసింజర్ వాహనదారులు పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించి ప్రాణాల పైకి తెచ్చుకోవద్దని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

భైంసా, జనవరి 15 :పెండింగ్‌లో ఉన్న కేసులు వెంటనే పరిష్కరించేలా చూడాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా భైంసాలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల సీఐ, ఎస్ఐలకు సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు నిర్భయంగా మూడవ వ్యక్తి ప్రమేయం, ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసు సేవలను వినియోగించుకుంటూ పరిష్కరించుకునేలా చూస్తున్నామన్నారు. శాంతి భద్రతలను పరిష్కరిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ కవులకు జాతీయ పురస్కారాలు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 15 : నిర్మల్‌కు చెందిన ఇరువురు కవులు జాతీయ పురస్కారాలకు ఎంపికయ్యారు. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, శ్రీ ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంక్రాంతి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం ఈ నెల 19న కరీంనగర్ ఫిలింభవన్‌లో జరగనున్నాయి. ఈ పురస్కారాలకు నాలుగేళ్లుగా నిరంతరంగా కవిత్వాన్ని రాస్తున్న నిర్మల్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అంబటి నారాయణకు సాహితీరత్న, గత నాలుగు దశాబ్దాలుగా సాహితీ సేవలతో పాటు సామాజిక సేవలు చేస్తున్న నేరెళ్ల హనుమంతుకు సాహితీ కిరణం పురస్కారానికి ఎంపికయ్యారు. పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల పలువురు సాహితీవేత్తలు వారిని అభినందించారు.

## మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

నిర్మల్ అర్బన్, జనవరి 15 : నిర్మల్‌లోని బుధవార్‌పేట కాలనీలో ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ అయిన ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవార్‌పేట కాలనీకి చెందిన నళిని మంగళవారం రాత్రి బస్టాండ్ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నది. హనుమాన్ ఆలయం వద్దకు రాగానే గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి మెడలో నుంచి తులంన్నర బంగారు గొలుసు లాక్కెళ్లి పారిపోయారు. బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు.

## చెరువులో నవజాత శిశువు మృతదేహం

సారంగాపూర్, జనవరి 15: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో గల కొమటిచెరువులో మంగళవారం సాయంత్రం నవజాత శిశువు మృతదేహం లభ్యమైంది. చెరువుపై వెళ్తున్న గ్రామస్తుడు చెరువు నీటిలో తెలియాడుతున్న నవజాత శిశువు చూసి గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని శిశువును చెరువులో నుంచి బయటకు తీయించి నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా బుధవారం జామ్ గ్రామంలో ఉన్న ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లి నవజాత శిశువు పూర్తి వివరాలపై ఆరా తీసినట్లు తెలిసింది.

## కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

ఖానాపూర్ టౌన్, జనవరి 15: కోతుల భారీ నుంచి ప్రాణాలు కాపాడుకునే క్రమంలో శాంతినగర్ కాలనీకి చెందిన కీర్తి రాజవ్వ కింద పడిపోవడంతో చేయి విరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం ఇంటి అవరణలో ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు మీదకు రావడంతో కింద పడిపోవడం వలన చేయి విరిగింది. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## యువకుడిపై పోక్సో కేసు

ఎదులాపురం, జనవరి 15: ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు పరిచయమయ్యాడు. పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి అత్యాచారం చేసిన ఘటన ఆదిలాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. ఆదిలాబాద్‌లోని ఓ కాలనీకి చెందిన 17 సంవత్సరాల బాలిక రిమ్స్‌లో విద్యను అభ్యసిస్తున్నది. ఈ క్రమంలో బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులకు చెందిన శివ(22) పరిచయమయ్యాడు. శివ ఆమెకు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. శివ మాటలకు నమ్మిన ఆ బాలిక ఈ నెల 9వ తేదీన సికింద్రాబాద్‌కు వెళ్లి ఆ యువకుడిని కలుసుకుంది. అనంతరం ఆ యువకుడు ఆమెకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు. బాలిక కళాశాలలో కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఈ నెల 10వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తులో బాలిక ఆచూకీ తెలుసుకున్న పోలీసులు ఆమెను ఆదిలాబాద్‌కు రప్పించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆ వాంగ్మూలం మేరకు బాధితురాలిని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించి నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుడిని బుధవారం కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాత జిల్లా జైలుకు తరలించినట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

## ఏడుగురిపై కేసు

సోన్, జనవరి 15: నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలోని మంగళవారం ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఏడుగురు ఇక్కడ పని చేస్తూ నివసిస్తున్నారు. పందెం కోళ్లతో డబ్బులు పందెం కాచి, పందెం నిర్వహిస్తున్నారని తెలుసుకున్న పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ద్విచక్రవాహనం చోరీ

ఎదులాపురం, జనవరి 15: ఆదిలాబాద్ రిమ్స్‌లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీ గురైనట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావ్ తెలిపారు.గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన యశ్వంత్ మంగళవారం రిమ్స్‌కు వచ్చి వాహనాన్ని పార్కింగ్ చేసి దవాఖానలోనికి వెళ్లాడు. తర్వాత వచ్చేలోపు వాహనం కనిపించలేదు. ఈ మేరకు ఆదిలాబాద్ టూటౌన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## అధికారులతో ప్రత్యేక సమావేశం

బేల, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా బేలలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, ఉపాధి హామీ అధికారులతో మండల ప్రత్యేకాధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మనోహర్ మాట్లాడుతూ రేపటి నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరాలనే ఉద్దేశ్యంతో సర్వే చేపడుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రఘునాథ్ రావ్, ఎంపీడీవో మహేందర్ కుమార్, ఎంపీవో మహేశ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ/తలమడుగు, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తర్ణ అధికారులతో ఎంపీడీవో లక్ష్మణ్, తలమడుగులోని రైతు వేదికలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో చంద్రశేఖర్ వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులకు వచ్చే విధంగా చూడాలని సూచించారు. సమావేశంలో ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి జాదవ్ కైలాస్, తలమడుగు తహసీల్దార్ రాజమోహన్, అధికారులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్, జనవరి 15 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల శాఖ అధికారులతో ప్రత్యేకాధికారి జీవరత్నం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు గురించి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలోతహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత, ఎంపీవో చిక్యాల రత్నకర్‌రావు, ఏపీవో రమేశ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, జనవరి 15: నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ... ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో అమీర్‌ఖాన్, ఏపీవో ప్రమీల పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

బోథ్, జనవరి 15: బోథ్ మండలంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. ఇన్‌చార్జి ఎంఈవోగా ఉద్యోగ విరమణ పొందిన ఇదాపు పోశెట్టి, గాజుల పోతున్న, కృష్ణపెల్లి రాజేశ్‌ను సొనాల ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామగిరి ప్రకాశ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నగదు అందజేత



తాంసి: కబడ్డీ ఆడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి(భీంపూర్), జనవరి 15: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం నిపాని గ్రామంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బుధవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ రూ.50 వేలు నగదు అందజేశారు. అక్కడ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. తర్వాత మార్కగూడలో కబడ్డీ ఆడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాకర్, వైస్‌ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నాగయ్య, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో గోపాలకృష్ణ, డీటీ హరీశ్, ఆర్ఐ రాందాస్, నాయకులు లింబాజీ, నరేందర్, రవీందర్, అనిల్, ముకుంద్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

గుడిహత్నూర్, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద రాథోడ్ సదాశివ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. రాథోడ్ సదాశివ్ నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే నేరడిగొండతండా గ్రామానికి చెందిన ఆడె గజానంద్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# సంక్రాంతి వేడుకలు



ఉట్నూర్: ముగ్గులు వేస్తున్న మహిళలు

తాంసి/ఉట్నూర్/నిర్మల్‌చైన్‌గేట్/భైంసా/ముథోల్/దస్తురాబాద్, జనవరి 15: ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో సంక్రాంతి పర్వదిన వేడుకలు ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకన్నారు. ప్రతి వీధిలో ముగ్గులు రంగుల హరివిల్లును తలపించాయి. పలువురు మహిళలు సంక్రాంతి నోములు నోచుకుని పసుపు, కుంకుమలు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. యువకులు, చిన్నారులు గాలి పటాలను ఎగురవేస్తూ సందడి చేశారు. తాంసిలో రామలింగేశ్వర ఆలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురికి ప్రత్యేక బహుమతులు మాజీ సర్పంచ్ స్వప్న రత్నప్రకాశ్ అందజేశారు. అలాగే ఉట్నూర్‌లోని వినాయక్ చౌక్‌లోని సర్వజనిక్ హనుమాన్ ఆలయంలో విశ్వహిందూ పరిషత్, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

# ఆదివాసీ పర్ధాన్ సమాజాభివృద్ధికి పాటుపడాలి

ఎదులాపురం, జనవరి 15 : ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదివాసీ పర్ధాన్ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆదివాసీ పర్ధాన్ పురోహిత్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉయికే సుదర్శన్, మెస్రం కేశవ్ పిలుపునిచ్చారు. రెండు రోజుల కిందట ఆదివాసీ పర్ధాన్ పురోహిత్ సంతవ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా బుధవారం ఆదిలాబాద్‌లోని గాంధీ పార్కులో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో ఉన్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు వారి డివిజన్ పరిధిలోని పర్ధాన్ సంఘం మండల కమిటీలను ఈ నెల 28లోగా నియమించాలన్నారు. అలాగే ఫిబ్రవరి 12న మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కులదైవం గురుహీరా సుక్కా లింగో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఆదివాసీ పర్ధాన్ సమాజ్ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో సీఎంతో పాటు మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు ఆత్రం అనసూయ, ఉపాధ్యక్షులు గంగాసాగర్, సుభాష్, నాగ్‌నాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు శేషారావ్, సలహాదారులు ఆనంద్ రావ్, సీతారాం, కమిటీ సభ్యులు శంకర్, సీతారం, నాయకులు వెట్టి మనోజ్, మాధవ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

# వేర్వేరు కారణాలతో నలుగురి ఆత్మహత్య

గుడిహత్నూర్, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ గ్రామానికి చెందిన పాండు(35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. పాండు మద్యానికి బానిసై ఇంట్లో భార్య, పిల్లలను కొట్టేవాడు. సోమవారం రాత్రి మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

### పురుగుల మందు తాగి..


ఎదులాపురం, జనవరి 15: మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకా బోథ్‌కు చెందిన మంగం సునీల్(32) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదిలాబాద్ టూటౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. సునీల్ మద్యం మత్తులో ఈ నెల 13న ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు జీరో ఎఫ్ఐఆర్ ఏఎస్ఐ ముకుంద రావ్ కేసు నమోదు చేశారు.

కుంటాల, జనవరి 15 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరు గ్రామానికి చెందిన పడకంటి జలన్న (54) కూలీగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. కొద్ది రోజులుగా జలన్న కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి భరించలేక కల్లూరులోని పార్కులో మద్యం తాగిన మత్తులో ఉరి వేసుకొని చనిపోయాడని ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు.

### ఉరివేసుకుని..

సోన్, జనవరి 15: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన వెంకట్(52) కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. ఇటీవల తను ఉంటున్న వైఎస్సార్ కాలనీలో గొడవలో ఓ మహిళ పంచాయితీకి పిలిపిస్తానని అన్నందువలన లేక ఇతర కారణాల వలన ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి



బోథ్: బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, జనవరి 15: క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పుణ్యానాయక్ తండాలో 15 రోజుల నుంచి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన కిన్వట్ జట్టుకు మొదటి బహుమతి తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ తరపున రూ.26 వేలు, రెండో బహుమతి పుణ్యానాయక్‌తండా జట్టుకు రూ.18 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పార్వతిబాయి, సురేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు రోహిదాస్, రాయలు, ఈశ్వర్, సంతోష్, బోథ్ పట్టణాధ్యక్షుడు అల్ల కొండ ప్రశాంత్, తుల హరీశ్, నరేందర్, బాబులాల్, కృష్ణ, విజయ్, ఇందల్ సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మండలంలోని పూల్‌సింగ్‌తండా, దేవుల్‌నాయక్‌తండాలో హైమాస్ట్ లైట్లను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ప్రారంభించారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సహకారంతో అన్ని గ్రామాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు.

### కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రదానం..

ఘన్‌పూర్‌లో జాగృతి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన జట్లకు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్, సాకారం, భీంరావ్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

కుంటాల, జనవరి, 15 : సంక్రాంతి సెలవుల సందర్భంగా రద్దీ దృశ్య బుధవారం నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని కల్లూరు జాతీయ రహదారిపై భైంసా రూరల్ సీఐ నైలు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇక్కడ ఎస్ఐ భాస్కరాచారి, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

బోథ్, జనవరి 15: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అడ్డుగ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా వన్నెల సతీశ్, ప్రధాన కార్యదర్శిగా మారుపాక రమేశ్, కార్యదర్శిగా కట్కూరి రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా వన్నెల సునీల్, కోశాధికారిగా నల్ల మధుకర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కూడాల స్వామి, రవి, అశోక్ పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకాలపై అవగాహన

ఉట్నూర్ రూరల్, జనవరి 15: నేషనల్ హెల్త్ మిషన్ కలెక్టర్ ఆదేశాల మెరకు డీపీఆర్‌వో, డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో సాకేరా(బీ) గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు గ్రామస్తులకు రోడ్డు భద్రత, వ్యవసాయం, ఆరోగ్యం, డ్రగ్స్ నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గోవింద్‌రావ్, శంకర్, నగేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తొలగిన చీకట్లు

తాంసి, జనవరి 15 : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ చొరవతో హైమాస్ట్ లైట్లు ప్రారంభించినట్లు బీఆర్‌ఎస్ నాయకుడు మహేందర్ తెలిపారు. మహిళలు రామాలయానికి వెళ్లేందుకు చీకట్లో గతంలో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రస్తుతం గ్రామంలో ప్రధాన వీధుల్లో ఐదు హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో గ్రామంలో వెలుగులు నిండుకున్నాయని అంటున్నారు. దీంతో కప్పర్ల గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



రామాలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థులు

నర్సాపూర్(జీ), జనవరి 15 : నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ)లోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 23ఏళ్ల అనంతరం ఒకే చోట కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అప్పటి గురువులను సన్మానించారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 15: యువకులు క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ నాయకుడు పెంటన్న సూచించారు. బుధవారం సిరికొండలోని నగేశ్ నగర్‌లో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. గెలుపొందిన జట్లకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఎక్బాల్, సూర్యకాంత్, తొకల చందు, మల్లేశ్, ఓరగంటి లస్మన్న, జింక లక్ష్మణ్, రాజు, గుగ్గిల్ల గణేశ్ పాల్గొన్నారు.



ఇచ్చోడ: బహుమతులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు